


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 15-07-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 261 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# స్టీల్ కార్మిక సంఘాలకు అండగా ఉంటాం

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో నిరసన తెలుపుతాం
- జంతర్ మంతర్ వద్ద ఆగష్టు 2,3 తేదీలలో నిరసన తెలపాలని కార్మిక సంఘాలు నిర్ణయం
- నష్టాల్లో ఉన్న కేంద్ర సంస్థలను ప్రైవేటీకరణ చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ఆలోచన.
- నష్టాల్లో ఉన్న సంస్థలను లాభల్లోకి తీసుకురావాలి కానీ ప్రైవేటు వ్యక్తులకు అమ్మకూడదు.
- స్టీల్ ప్లాంట్ కి సొంత గనులతో పాటు లోన్ ను ఈక్విటీ కింద మార్చి వడ్డీ భారం తగ్గించాలి
- మూడో ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లాంట్ ను ఎన్.డి.ఎం.సి తో గాని, సైల్ తో గాని విలీనం చెయ్యాలి.
- విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులను కేటాయిస్తే ఖచ్చితంగా స్టీల్ ప్లాంట్ లాభాల బాట పడుతుంది..
- సాలూరు, కొటియ గ్రామాల వద్ద ఉన్న మైన్స్ ని స్టీల్ ప్లాంట్ కు కేటాయించాలి.

- ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి





విశాఖ ఉక్కు కర్మాగార కార్మిక సంఘాల నాయకులతో సమావేశం అయిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపిలు ఎంవివి సత్యనారాయణ, సత్యవతి, గొట్టేటి మాధవి, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్ నాథ్, తిప్పల నాగిరెడ్డి తదితరులు..

విశాఖపట్నం : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపల బయట నిరసన తెలుపుతామని వైఎస్సార్ సిపి పార్లమెంటరీ నాయకుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు.విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటీ నాయకులతో వైఎస్సార్ సిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆద్వర్యంలో విశాఖ నగరంలోని సర్క్యూట్ హౌస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ కార్యాచరణపై సుధీర్ఘంగా చర్చించారు. మంత్రి అవంతి శ్రీనివాస్,ఎంపిలు ఎంవివి సత్యనారాయణ, సత్యవతి, గొట్టేటి మాధవి, ఎమ్మెల్యేలు అమర్ నాథ్,తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం విజయసాయిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం పాలసీ తీసుకొంచిందని దీనిలో భాగంగా విశాఖ ఉక్క కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించుకుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరించడాన్ని మొదటి నుండి వైసీపీ వ్యతికరేకిస్తుందన్నారు.నష్టాల్లో ఉన్న సంస్థలను లాభల్లోకి తీసుకురావాలే కానీ ప్రైవేటు వ్యక్తులకు అమ్మకూడదని ఆయన స్పష్టం చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడంతో పాటు లోన్ ను ఈక్విటీ కింద మార్చి వడ్డీ భారం తగ్గించాలని కేంద్రానికి ఇప్పటికే ఏ.పి ముఖ్యమంత్రి సూచన చెయ్యడం జరిగిందన్నారు.అలాగే మూడో ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లాంట్ ను ఎన్.ఎం. డి సి లో గాని, సైల్ లో గాని విలీనం చెయ్యాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని ఆయన వెల్లడించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులను కేటాయిస్తే ఖచ్చితంగా స్టీల్ ప్లాంట్ లాభాల బాట పడుతుదన్న నమ్మకం వ్యక్తం చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి దూరంగా ఎక్కడో ఉన్న గనులను కాకుండా దగ్గరలోని సాలూరు, కొఠియా గ్రామాల వద్ద ఉన్న మైన్స్ ని కేటాయిస్తే, స్టీల్ ప్లాంట్ ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం లేకుండా ఉంటుందన్నారు. అలాగే ఉక్కు కార్మిక సంఘాల నేతలను ఢిల్లీకి తీసుకెళ్ళి ఇటీవల కొత్తగా వచ్చిన కేంద్ర ఉక్కు మంత్రిని, ఆర్థిక శాఖ మంత్రిని కలిసి స్టీల్ ప్లాంట్ ప్రాధాన్యతను వారికి వివారిస్తామన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వచ్చే పార్లమెంటు సమావేశాలలో బీజేపీ ఏతర ప్రతి పక్ష పార్టీలను కలుపుకొని సభ లోపల బయట తము నిరసన తెలియచేయాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు..అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 2 రోజులు, ఆగష్టు 2,3 తేదీలలో నిరసన తెలపాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి అన్నారు.ఈ నిరసన కార్యక్రమానికి తము సంపూర్ణ మద్దతు తెలియజేయడంతో పాటు ఇతర పార్టీల మద్దతు కూడగడతామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం పర్యాటకశాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా

తరువాయి 2లో..

# ఆక్వా లాబ్స్ వినియోగంపై అవగాహన కల్పించాలి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ఆక్వా రైతులకు మంచి ధరలు అందాలని, ఈ లక్ష్యాలను చేరుకోవడానికి రాష్ట్రంలో వినియోగం పెంచే దిశగా ఆక్వా హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. చేపల వినియోగం పెరగాలని, సరసమైన ధరలకు ప్రజలకు చేరాలని ఆయన అధికారులకు సూచించారు. పశుసంవర్ధకశాఖ, డెయిరీ, ఫిషరీస్ విభాగాలపై వైఎస్ జగన్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. చేపల రవాణా, నిల్వ తదితర అంశాల్లో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. ఆక్వా యూనివర్శిటీ ఏర్పాటుపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆక్వా లాబ్స్‌ను వినియోగించుకోవడంపై ప్రచారం, అవగాహన కల్పించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆక్వా రంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్నదానిపై అవగాహన పెంచాలన్నారు. ఈ ల్యాబ్‌లను ఆర్బీకేలకు అనుసంధానం చేయాలని, ఆక్వా సీడ్, ఫీడ్‌ల విషయంలో ఎలాంటి కల్తీలు ఉండకూడదని తెలిపారు.

**కేజ్ ఫిష్ కల్చర్‌పై కార్యాచరణ ప్రణాళిక**

5 ఫిషింగ్ హార్బర్లు, 1 ఫిస్ ల్యాండ్ సెంటర్‌లో

తరువాయి 2లో..



రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన 15వ వార్డు కార్పొరేటర్ శ్రీవిధ్య భర్త అప్పారి వెంకట గిరిబాబు, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడునై పార్టీ లో చేరానని స్పష్టం చేసిన గిరి. మూడు నాలుగు నెలలలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి 15వ వార్డు కార్పొరేటర్ శ్రీవిధ్య పార్టీలో చేరతారని స్పష్టం చేసిన గిరి.

# ఈనెల 25 నాటికి వాల్ పెయింట్లను పూర్తి చేయాలి

అమరావతి: పాఠశాలల్లో ఈనెల 25 నాటికి వాల్ పెయింట్లను పూర్తి చేయాలి మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి వ్యాక్సిన్ వేయాలన్నారు. ఆయన మనబడి: నాడు-నేడుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన బడి నాడు- నేడు' ఒక మహాయజ్ఞం అని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ విభాగం, తల్లిదండ్రులు కమిటీ సమష్టి కృషి వల్లే కార్యక్రమం

తరువాయి 2లో..

# రాష్ట్ర వ్యాప్తంగా 13 మంది ఐపీఎస్ ల బదిలీలు

## విశాఖ డీసీపీ-1 గా గౌతమి శాలి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కల్గింది. రాష్ట్రంలో 13 మంది ఐపీఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొందరికి స్థాన చలనం కలిగితే.. మరికొందరికి డీజీపీ ఆఫీసులో రిపోర్టింగ్‌కు ఆదేశాలొచ్చాయి. ఏపీలో గత కొద్దికాలంగా ఎదురుచూస్తున్న ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 13మంది ఐపీఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజమండ్రి అర్బన్ ఎస్పీగా ఉన్న డాక్టర్ షీమోషి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా బదిలీ కాగా..ఆమె స్థానంలో అంటే రాజమండ్రి అర్బన్ ఎస్పీ గా ఐశ్వర్య రస్తోగి వచ్చారు. విశాఖపట్నం డీసీపీ-1 గా పనిచేస్తున్న రస్తోగిని రాజమండ్రి అర్బన్ ఎస్పీగా బదిలీ చేశారు. ఇక పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీగా రాహుల్ దేవ్ శర్మ, ఆక్టోపస్ ఎస్పీగా కోయ ప్రవీణ్ బదిలీ అయ్యారు. ఇందులో కోయ ప్రవీణ్‌కు పీటీవోగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. ఇక విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా విక్రాంత్ పాటిల్, డీజీపీ ఆఫీస్ లా అండ్ ఆర్డర్ ఏఐజీగా అమ్మిరెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీగా మల్లికా గార్గ్, విజయవాడ రైల్వే ఎస్పీగా రాహుల్‌దేవ్ సింగ్, మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా అజిత వేజెండ్ల, కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్

తరువాయి 2లో..






# ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి



గాజువాక : ప్రతి ఒక్కరూ కోవిడ్ నుంచి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని జీ వి ఎం సి కమిషనర్ డాక్టర్ సృజన సూచించారు.

బుధవారం విశాఖ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ సృజన అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగులకు రెండోవ డోస్ వ్యాక్సిన్ వేశారు. జీవీఎంసీ ఉద్యోగి నిరీక్షణ రావు కూడా రెండొ డోస్ వేసుకున్నారు. మొదటి డోస్ వేసుకున్నాప్పటికి గత ముడు నెలల క్రితం సెకండ్ వేవ్ కరొన సమయంలో మున్సిపల్ కమిషనర్ తొ పాటు నిరీక్షణ రావు కూడా కరొన వైరస్ నుండి కోలుకున్నారు.

కోవిద్ రక్షణ కోసం వ్యాక్సిన్ వేయించుకున్న ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, మూతికి మాస్కు వేసుకోవాలని, భౌతిక దూరం పాటిస్తూ శుభ్రత కోసం చేతులను శానిటైజర్ చేసుకోవాలనే కమిషనర్ డాక్టర్ సృజన సూచించినట్లు నిరీక్షణ రావు తెలిపారు.

# విశాఖ పార్లమెంట్ తేదేపా కార్యదర్శిగా కాకి పోలిరెడ్డి నియామకం

**- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు స్నేహితులు అభిమానులు**



ములగాడ: విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా సీనియర్ తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియమితులైనట్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా కాకి పోలిరెడ్డి తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 61 వ వార్డు మల్కాపురం ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు, జింక్ ఆంజనేయ స్వామి ట్రస్ట్ మాజీ సభ్యులు కాకి పోలి రెడ్డి నియామకం పట్ల పార్టీ శ్రేణులు, స్నేహితులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా కాకి పోలిరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసినవారికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేశారు. ముఖ్యంగా విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గంగ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. తేదేపా ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని, గతంలో పార్టీ తరపున కార్పొరేటర్గా పోటీ చేశానని, అలాగే జింక్ ఆంజనేయ స్వామి ట్రస్ట్ సభ్యుడిగా విధులు నిర్వహించానని, అలాగే జిల్లా తెదేపా కార్యవర్గ సభ్యులుగా పార్టీకి సేవలు అందించానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు నమ్మకంగా పార్టీ అభివృద్ధి,బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తేదేపాకు పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# మత్స్యకార నేత గంట పాపారావు కన్నుమూత



విశాఖపట్నం : మత్స్యకార నాయకుడు, న్యాయవాది, మత్స్యకారుల మాస పత్రిక సంపాదకుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన గంట పాపారావు కన్నుమూశారు . గత కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. న్యాయవాదిగా కొనసాగుతూ సమాజంలో అణగారిన వర్గాల పక్షాన నిలిచి అనేక పోరాటాలు సాగించారు. ప్రధానంగా గంగవరం పోర్ట్ నిర్వాసితుల సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ కలాన్ని ఎక్కుపెట్టారు. మత్స్యకారుల ఎస్టీ సాధన కోసం అలుపెరుగని పోరాటాన్ని సాగించారు. ఆయన అకాల మరణం మత్స్యకారులు, ఉత్తరాంధ్ర ప్రాంత వాసులకు తీరని లోటుగా అభివర్ణించవచ్చు.

# ప్రాణం తీసిన ఈత సరదా



మధురవాడ : మహా విశాఖ జోన్ 2 పరిధి కోమ్మది వైఎస్ఆర్ కోలని బ్లాక్ నెం -5,టైప్ 2,Sf 4,లో నివాసం ఉంటున్న వెంకట్రావు, రమణమ్మ లకు ఇద్దరు పాపలు,ఒక బాబు ఉన్నారు. మధ్యాహ్నం వెంకటరావు ఆనంద్(14) తన స్నేహితులతో నలుగురు కలసి, మారికవలస ఓజోన్ వ్యాలీ ఉన్న చెక్ డ్యాం లో ఈతకి వెళ్ళాడు, తనకు ఈత రాదు వద్దని స్నేహితులు చెప్పిన దర్మా కోల్ షీట్ సహాయంతో ఈతకు వెళ్ళాడు కానీ ప్రమాదవస్తు దర్మ కోల్ షీట్ జారిపోవడంతో మునిగిపోయాడు. వెంట వచ్చిన స్నేహితులు ఘటన స్థలంలో వెతుకగా ఆనంద్ విగత జీవిగా దొరికాడు దీనితో స్నేహితులు ఆనంద్ కుటుంబ సబ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజిఎచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# స్టీల్ కార్మిక సంఘాలకు అండగా ఉంటాం



విశాఖలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్రాలకు గత 20 సంవత్సరాల్లో ఎంతో ఆదాయం విశాఖ స్టీల్ ప్లాంట్ ఇచ్చిందని,అలాంటి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే ఎలా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దు అంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి 2 సార్లు లేఖలు రాశారని ఆయన గుర్తు చేశారు..గత 153 రోజుల నుంచి స్టీల్ ప్లాంట్ కార్మికులు దీక్షలు చేస్తుంటే కేంద్రానికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని ఆవేదనను వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన సమయంలో ఏపీ కి ఎన్ని హామీలు ఇచ్చారు, కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏపీలో ఉన్న ఏకైక అతి పెద్ద కర్మాగారం స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేయడానికి చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి నాయకులు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, జె రాము, గంధం వెంకట రావు, కె,ఎస్ ఎన్ రావు, కె శ్రీనివాస రావు, వై మస్తానప్ప, వి శ్రీనివాస రావు, జి గణపతి రెడ్డి, వి మహలక్ష్మి నాయుడు, దాసరి సురేష్, ఎన్ రామచంద్ర రావు, ఎం శంకర నారాయణ రావు, వై టి దాస్, వి దాలి నాయుడు, నగర అధ్యక్షుడు వంశీకృష్ణశ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ సమన్వకర్త కెకెరాజు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరమయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆక్వా లాబ్స్ వినియోగంపై అవగాహన కల్పించాలి

పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. కేజ్ ఫిష్ కల్చర్, మరీకల్చర్‌లపై దృష్టి పెట్టాలని, ఆదాయాలు బాగా పెరుగుతాయని తెలిపారు. కేజ్ ఫిష్ కల్చర్‌పై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, రైతులు, ఔత్సాహికులతో కలిసి ముందుకు సాగేలా ఒక ప్రణాళిక తీసుకురావాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మూడు చోట్ల కేజ్ ఫిష్ కల్చర్, మూడు చోట్ల మరీకల్చర్‌లను మొదలుపెట్టాలని తెలిపారు. వెటర్నరీ డిస్పెన్సరీల్లో హేతుబద్ధత ఉండాలని, ప్రతి గ్రామం, మండలంలో ఏం ఉండాలనేదాన్ని నిర్ధారించాలని అధికారులకు సీఎం సూచించారు.

**డిస్పెన్సరీలు ఆర్బీకేలతో అనుసంధానం**

హేతుబద్ధత ప్రకారం డిస్పెన్సరీలను పెట్టాలని, తర్వాత వాటిని మెరుగ్గా నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. డిస్పెన్సరీలు ఆర్బీకేలతో అనుసంధానం చేయాలన్నారు. అయితే కొన్ని డిస్పెన్సరీలు లేని మండలాలు కూడా ఉన్నాయని అధికారులు ముందు మ్యాపింగ్ చేసి తర్వాత వాటిని ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పశువుల ఆస్పత్రుల్లో నాడు-నేడుపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నాడు-నేడులో భాగంగా నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను ముందు నిర్ధారించుకోలన్నారు. తర్వాత పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి సీదిరి అప్పలరాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఈనెల 25 నాటికి వాల్ పెయింట్లను పూర్తి చేయాలి

విజయం వైపు బాటలు వేస్తుందన్నారు. మొదటి దశలో భాగంగా 15,715 పాఠశాలల్లో జరుగుతున్న 'మనబడి:నాడు-నేడు' పనులు సంపూర్ణ స్థాయికి చేరుకున్నాయని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో వాల్ పెయింట్ పనులు ఇంకా పూర్తి కాలేదని, వాటిని ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు తెరిచే సమయం తక్కువగా ఉండడంతో త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. వాల్ పెయింట్లలో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని అన్నారు. మన రాష్ట్రంలో చేపడుతున్న 'మన బడి : నాడు-నేడు' పనులు చూసి తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన అధికారులు పరిశీలించి మెచ్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా 13 మంది ఐపీఎస్ ల బదిలీలు

## విశాఖ డీసీపీ-1 గా గౌతమి శాలి

కమాండెంట్‌గా జీఎస్ సునీల్, విశాఖపట్నం డీసీపీ-1 గా గౌతమి శాలి, ఇంటెలిజెన్స్ సీఎం ఎస్‌జి ఎస్పీగా వకుల్ జిందాల్‌లు బదిలీ అయ్యారు. నారాయణ నాయక్‌ను మాత్రం డిజీపీ ( డి.జి.పి ) కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు అందాయి.

# గాజువాకలో బీజేపీ అర్బన్ జిల్లా కార్యవర్గ వర్చువల్ మీట్



గాజువాక: బీజేపి విశాఖ అర్బన్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం గాజువాకలో జరిగింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు,ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు,జిల్లా ఇంచార్జ్ కోడూరు.లక్ష్మీ నారాయణ,జిల్లా అద్యక్షుడు మేడపాటి రవీంద్ర వర్చువల్ గా పాల్గొన్న సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ గాజువాక కో ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగార నిర్వాసితులకి న్యాయం చేయాలని , గంగవరం రోడ్డు నుండి జగ్గు జంక్షన్ వరకు బారీ లోడు వాహనాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆస్తిపన్ను,నీటిపన్ను పెంచుతూ తీసుకున్న జీవోపై ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్న విషయాన్ని ప్రతిపాదించారు. దీనిపై పార్టీ పరంగా ఇప్పటికే అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

అర్బన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి సమావేశంలో తీర్మానం చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కృష్ణంరాజు,శేషుప్రసాద్, నూకరాజు, బాటా శ్రీనివాస్, బొండా.యల్లాజీ , గోలి.శంకరరావు, నాగేశ్వరరావు,గూటూరు శంకరరావు , వర్రి లలిత,శ్రీరాంమూర్తి, తులసీదాస్,పెంటయ్య ,ముసలయ్య ,ప్లీడర్ ఈశ్వరరావు ,తాతారావు,సత్తిబాబు,పావని,పుష్ప లత,శ్రీదేవి,పేర్ల అప్పారావు ,పద్మ,కరణం.వెంకటరావు,చందు తదితరులు పాల్గొన్నారు.

# గీతం పరిశోధకులకు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఫెలోషిప్‌లు

### గీతం ఆర్‌సెట్ ఫలితాల విడుదలలో డైరక్టర్ వెల్లడి

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖ పట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్ పరిశోధకులుగా అర్హత సాధించిన వారికి ప్రతిభ ఆధారంగా మూడేళ్ళ పాటు గీతం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి పేరిట రీసెర్చి ఫెలోషిప్‌లను అందజేయనున్నట్లు గీతం రీసెర్చి కన్సల్టెన్సీ విభాగం డైరక్టర్ డాక్టర్ రాజా ఫణి పప్పు తెలిపారు. పరిశోధన ప్రవేశాలకు గత నెల 15వ తేదీన నిర్వహించిన రీసెర్చి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్ సెట్) ఫలితాలను బుధవారం ఆయన విడుదల చేశారు. జాతీయ స్థాయిలో జరిగిన ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, సైన్స్, మేనేజ్‌మెంట్ లలోని 33 విభాగాలలో పరిశోధనలకు 2167 మంది ధరఖాస్తు చేసుకున్నారని, వారిలో ఆన్‌లైన్ పరీక్ష, మౌఖిక ఇంటర్వ్యూల అనంతరం 600 మంది పరిశోధక విద్యార్థులను ప్రవేశాలకు అర్హమైన వారిగా ఎంపిక చేశామని తెలిపారు. ఎంపికైన పరిశోధక విద్యార్థులకు ప్రవేశాల అనంతరం ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించనున్నామని తెలిపారు.

**డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్ :**

అత్యుత్తమ పరిశోధనలను ప్రోత్సహించేందుకు గాను ఫుల్‌టైమ్ రీసెర్చి స్కాలర్‌లకు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి పేరిట రీసెర్చి ఫెలోషిప్‌లను అందజేయనున్నట్లు గీతం రీసెర్చి కన్సల్టెన్సీ విభాగం డైరక్టర్ పేర్కొన్నారు. అలాగే అత్యుత్తమ పరిశోధన పత్రాలు ప్రచురించే వారికి ప్రోత్సాహకాలను విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. పరిశోధనలు పూర్తి చేసిన వారు తమ పరిశోధన ఫలితాలను పేటెంట్ కోసం ధరఖాస్తు చేసుకుంటే దానికి అయ్యే వ్యయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భరిస్తుందని వెల్లడించారు. పరిశోధక విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా నెల వారి స్టైఫండ్‌ను అందించనున్నట్లు ఆయన వివరించారు. పరిశోధక విద్యార్థులు పరిశీలన నిమిత్తం ప్రపంచంలోని అత్యుత్తమ జర్నల్స్‌ను గీతం నాలెడ్జ్ రీసోర్స్ సెంటర్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సులో పాల్గొన్న కె.కె.రాజు



సీతమ్మపేట : గ్రేటర్ విశాఖ 25 వ వార్డు సీతమ్మపేట లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మరియు జీవీఎంసీ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలపై స్థానిక ప్రజలు కె కె రాజు కి వివరించారు. అనంతరం జీవీఎంసీ అధికారులుతడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి జోనల్ కమిషనర్ శివప్రసాద్, 25 వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఏ.ఎమ్.హెచ్.ఓ డాక్టర్. కిషోర్, సీడీఓ పద్మావతి, పారిశుధ్య సిబ్బంది, డ్వాక్రా రిసోర్స్ పర్సన్స్, డ్వాక్రా మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఎంపీ చొరవ చూపాలి



గాజువాక : 87వ వార్డు వైకాపా ఇంచార్జ్ ఆధ్వర్యంలో 87వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ ను కలిశారు, పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహస్తున్న ఉక్కు ఉద్యమం రిలే నిర్హదీక్ష కు సంగిభావం తెలపటానికి బుధవారం విచ్చేసిన విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ విచ్చేసిన సందర్భంగా 87వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు కలిసి పుష్ప గుచ్చాము ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ లో ఉక్కు పరిరక్షణ కోసం ప్రతిపాదించి, మాట్లాడాలని, అలాగే వార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమం లకు ఎంపీ నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలుగున్నవారు కోమిట్టి శ్రీనివాసు కోమటి.రమాదేవి, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీనివాసరావు,బోండా గోవిందరాజులు,గిరాడ అప్పన్న, జె. విజయకుమార్, దాక వరకృష్ణ, చిట్టి రాము, ఎస్ ఈశ్వర్ రావు డి అప్పుడు గుట్టల శ్రీను జజాల శ్రీను, పూడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ రాజ్ కుమార్ కు కృత్రిమ కాలు

**- సీఎం నిర్ణయం పట్ల యువ నేత కృష్ణ చైతన్య కృతజ్ఞతలు**



నరసన్నపేట : మండలంలోని దేశవానిపేట గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ ఇట్రాజు రాజ్ కుమార్ కు కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య తెలిపారు. గత ఏడాది జూన్ 13వ తేదీన విధి నిర్వహణలో రాజ్ కుమార్ ఒక రోడ్డు ప్రమాదంలో తన కుడికాలును కోల్పోయారు. కోవిడ్ బాధితుల్ని ద్విచక్రవాహనంపై తీసువెళ్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో కాలు తొడవరకూ ప్రమాదానికి గురైంది.



దీంతో అతని కాలుని వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. అతనికి కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు రూ. 5 లక్షలు అవసరం అవుతాయని సీఎంను కలిసి డిప్యూటీ సీ ఎం ధర్మాన కృష్ణదాస్ కోరారు. దీంతో వెంటనే కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు ఎంత మొత్తం అవసరమైతే అంతా విడుదల చేసేందుకు అంగీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ కి కృష్ణ చైతన్య కృతజ్ఞతలు తెలిపారు.

**ధన్యవాదాలు తెలిపిన రాజకుమార్:**

తన పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వరకూ తీసుకువెళ్లిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలకు రుణపడి ఉన్నానని, తన పరిస్థితి తెలుసుకున్న వెంటనే సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించినందుకు ధన్యవాదాలని రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తనకు కృత్రిమ కాలు అమర్చడానికి కొలతలు తీసుకున్నారని, త్వరలో దానిని అమరుస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# టీడీపీ పార్లమెంట్ కమిటీ కార్యదర్శిగా నరవ పైడిరాజు



విశాఖపట్నం : విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కమిటీ కార్యదర్శిగా 90 వార్డు చెందిన నరవ పైడిరాజు నియమితు లయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పైడిరాజు మాట్లాడుతూ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకి ఎమ్మెల్సీ దువ్వరపు రామారావుకి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ గత ఆరు పర్యాయములు టిడిపి కమిటీలో మరియు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బీసీ సమైక్య సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ ఏ బాధ్యత అప్పగించిన తూచా తప్పకుండా పని చేస్తానని తెలిపారు.

# మానసిక దివ్యాంగులను ఆదుకోవాలి

## ఎంపీటీసి అభ్యర్థి లాలం శ్రీను



అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు సేవా భావంతో మానసిక దివ్యాంగులను ఆదుకోవాలని రామన్నపాలెం గ్రామానికి చెందిన ఎంపీటీసి అభ్యర్థి లాలం శ్రీను అన్నారు. బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తండ్రి లాలం రామమూర్తి పెద్దకర్మ సందర్భంగా మండలంలో కొండకర్ల ఇఛ్చా ఫౌండేషన్ మానసిక దివ్యాంగులకు ఒకరోజుకు సరిపడ భోజనం, 10 వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకువచ్చి దివ్యాంగ విద్యార్థులకు తమవంతు సహాయ సాకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలం రామారావు, కృష్ణ, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మధుతుగ్నైట్ తదితరులు ఉన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

## 1 కోటి 42 లక్షల 97 వేల ఆదాయం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గల 16హుండీ ల లెక్కింపు కార్యక్రమం బుధవారం నాడు ఆలయ ఈఓ విఎంవి.సూర్యకళ ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 23 రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 42 లక్షల97వేల రూపాయలు సమర్పించగా బంగారం 0.260.700 గ్రాములు వెండి 18కేజీ ల 650 గ్రాములు యూఎస్ఏ.113 డాలర్స్, యూ ఏ ఈ 20 ధిరంస్ కతర్ 7 రియాద్ విదేశీ కరెన్సీ సమర్పించారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి శునకాలు పట్టివేత

భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ రెండవ వార్డ్ ఆదర్శ నగర్, గొల్లవీధి, ఎన్ఆర్ఐ హాస్పిటల్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో వీధి శునకాలు స్థానికులుని కరవటం, వాహనాల మీద వెళ్తున్న వారిపై ఎగరటం గుంపులు గా తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతుడంతో ఈ విషయం పై బీజేపీ 2వ వార్డు ప్రెసిడెంట్ శీరపు రామలక్ష్మి దృష్టి కి రాగా వెంటనే జోనల్ కమిషనర్ పిర్యాదు చేశారు. వీధి శునకాల పై పిర్యాదు కు వెంటనే స్పందించి బుధవారం సుమారు 10 శునకములను పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జివియంసి సిబ్బంది బీజేపీ 2వ వార్డు ప్రెసిడెంట్ శీరపు రామలక్ష్మి,, బీజేపీ 2వ వార్డు ప్రధాన కార్యదర్శి రేఖ కరుణరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా

# గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ లో వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగ రావు పుట్టినరోజు సందర్భంగా....

బుధవారం రోగులకు ప్రధాన వైద్యులు డాక్టర్ దిద్దే సిద్ధార్థ సమక్షంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కదిరి ఎల్లాజీ, వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీరావు (రంగ), ఏ సూర్యప్రకాశరావు, కాసరపు ఎల్లాజీ, వాడమొదల జగ్గారావు,బోర నాగరాజు, కందివలస నరేంద్ర కుమార్,మైలపల్లి ఆదిశేషు, భుత్తల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక పాలకులు అధికారులు కళ్లు తెరవాలని

# సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చేసి చూపించారు





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట వెళ్లే మార్గంలో బీజేపీ రాష్ట్ర మహాసంపర్క్ అభియాన్ ప్రాముఖ్ గాదె శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గుమ్ముడు గణేష్ ఆధ్వర్యంలో, సొంత నిధులతో రోడ్డు గుంతలను పూర్చడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు మరమ్మతులు చేయాలని ధర్నా చేశాము. ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు చేసింది. ఇప్పుడు ఆ గుంతలు అలాగే ఉన్నాయి. ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోకుండా ఉంది. ప్రజల ప్రాణాలు ప్రభుత్వం కు లేకలేకుండా పోతుంది. వర్షాలు రావడంతో గుంతలో నీరు చేరి రోడ్డు కనిపిం చక ఏమైనా ప్రాణ నష్టం జరిగితే రహదారులు మరియు భవనాలు శాఖ వారిదే బాధ్యత అని అన్నారు.

తక్షణమే ప్రభుత్వ రోడ్డు మరమ్మతులు చేయాలని డిమెండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నిక్కల రాజబాబు, ప్రధాన కార్యదర్శి పైల ప్రసాద్, యువ మోర్చా అధ్యక్షుడు శ్రీపాద నరేష్, ఉపాధ్యక్షుడు అల్లు నూకరాజు, ఆర్మీ శ్రీను, పాత్రుడు (బుజ్జి), కేలింగి కృష్ణారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జగన్నాథ స్వామి ఉత్సవాలు

## - కూర్మ అవతారంలో జగన్నాథుని దివ్యదర్శనం - పులకించిన భక్తజనం



కుర్మా అవతార అలంకరణ లో దర్శనమిచ్చిన బలభద్ర ,సుభద్ర, సమేత జగన్నాథస్వామి వారు

చోడవరం : జగన్నాథ స్వామి వారి దశావతారాల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కేశవ స్వామి వారి ఉప ఆలయం లోని జగన్నాథ స్వామి వారు బుధవారం కూర్మావతార అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం రామకృష్ణ ఆచార్యులు, సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. కరోనా నిబంధనలను పాటిస్తూ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తమండలి చే భజన కార్యక్రమం జరిపారు.

చోడవరం పట్టణ ప్రజలతో తోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కార్య నిర్వాహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు, ఆలయ గౌరవ అధ్యక్షులు పప్పల జయదేవ్, దేవ స్థానం చైర్మన్ అలమండ ఈశ్వరరావు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు

## - పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి



పరీక్షలు జరుగుతున్న విధానం పరిశీలిస్తున్న రెక్టార్, రిజిస్ట్రార్‌లు

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం పీజీ పరీక్ష కేంద్రాలను ఏయూ ఉన్నతాధికారులు బుధవారం ఉదయం పరిశీలించారు. ఏయూలో సోషల్ సైన్సెస్ భవనంలోని సోషల్ వర్క్, సోషియాలజీ, జర్నలిజం, నృత్య విభాగాలలో పరీక్షలు జరుగుతున్న విధానాన్ని వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కోవిడ్ నియమావళి అనుసరిస్తూ సమర్ధవంతంగా పరీక్షలు నిర్వహించడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ చల్లా రామక్రిష్ణ, ఆచార్య పి.అర్జున్, డాక్టర్ వి.శ్రీమన్నారాయణ, డాక్టర్ ఎస్.హరనాథ్, బాల కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# సరియా జలపాతంలో పడి యువకుడు మృతి



అనంతగిరి : అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ సరియా జలపాతంలో పడి చోడవరం కి చెందిన నాగేంద్రబాబు 19 అనే యువకుడు మృతి చెందాడు పెందుర్తి ఐటిఐ కళాశాలలో చదువు తున్న నాగేంద్ర బాబు తన స్నేహితుడు నందకుమార్ తో కలిసి మంగళవారం సరియా జలపాతాన్ని చూసేందుకు వచ్చారు అక్కడ ప్రమాదవశాత్తు జారి పడటంతో గల్లంతయ్యాడు మంగళవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు ఎస్సై రాము బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టగా నాగేంద్రబాబు మృతదేహం లభ్యమయింది పరీక్షల నిమిత్తం చోడవరం పీహెచ్సీకి మృతదేహాన్ని తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై రాము తెలిపారు.

# పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన ఏఎస్పి మణికంఠ



అచ్యుతాపురం : నర్సీపట్నం ఏఎస్పి మణికంఠ చాందిన్ బుధవారం అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, శాంతి భద్రతల, ట్రాఫిక్ సమస్యలను అడిగి తెలిసికున్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సీఐ వెంకటరమణ, స్థానిక ఎస్ఐ ఉపేంద్ర, రాంబిల్లి ఎస్ఐ రాజారావు, యలమంచిలి రూరల్ ఎస్ఐ సన్నిబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భరణికం సచివాలయం సందర్శన



పరవాడ : పరవాడ మండలము భరణికం సచివాలయాన్ని పరవాడ పంచాయితీ విస్తరణా అదికారణి పద్మజ బుధవారము సందర్శించారు. అనంతరము రికార్డులును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై అరాతీసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధ్యక్షునిగా రొంగలి గోపాలకృష్ణ



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామానికీ చెందిన రొంగలి గోపాలకృష్ణను అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్ టియుసి అద్యక్షునిగా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర టిఎన్ టియుసి అద్యక్షుడు జి.రఘురామరాజు ఉత్తర్వులు జారీ చేసారు. రొంగలి గొపాలకృష్ణ గతంలో జిల్లా టిఎన్ టియుసి జిల్లా కార్యదర్శిగా పర వాడ మండల టిఎన్ టియుసి అద్యక్షుడిగా పనిచేసారు. బుధ వారము అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ టిఎన్ టియుసి అద్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తాను అని అయన తెలిపారు.

# సర్పానదిపై చురుగ్గా వంతెన నిర్మాణం



మాకవరపాలెం : తాడపాల గ్రామం వద్ద గల సర్పానదిపై చేప ట్టిన వంతెన నిర్మాణ పనులు చురుగ్గా సాగు తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వం ఈ వంతెనతో పాటు తాడపాల నుంచి అప్పన్న దొరపాలెం, పాపయ్యపాలెం నుంచి పైలవానిపాలెంతో పాటు మామిడిపాలెం జంగాలపాలెం మధ్య మినీ వంతెనల నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. దీంతో సర్పానదిపై వంతెన పనులు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో మాకవరపాలెం, రోలుగుంట మండలాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విజయభాను సంపాదకీయం

## జల, విద్యుత్ విధానకర్త

దేశ జలవనరుల అభివృద్ధిపై స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ ఆలోచనలు విశేషంగా దోహదపడిన సంగతి వెలుగులోకి రాలేదు. ఆయన రచనల సంపుటాల్లో కూడా ఇవి చోటుచేసుకోలేదు. 2015లో తెలుగు అకాడమీ వారు ప్రచురించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రసంగాలు రెండవ సంపుటిలో ఈ అంశంపై నాలుగు ప్రసంగ వ్యాసాలు చోటుచేసుకున్నాయి. అంతకు చాలాకాలం పూర్వమే 1993లో కేంద్ర జలసంఘం వారు 'అంబేద్కర్ కంట్రిబ్యూషన్ టు వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్' అనే శీర్షికతో ఒక సమగ్రమైన పుస్తకాన్ని వెలువరించారు.

దేశ జలవనరుల అభివృద్ధిపై పాలసీల రూపకల్పనలో అంబేద్కర్ కృషి పెద్దగా చర్చకు రాకపోయినప్పటికీ అత్యంత ప్రాముఖ్యం కలిగినది. అంబేద్కర్ రెండు సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొని జల వనరుల అభివృద్ధి పాలసీలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ఒకటి 1942- 46 మధ్యకాలంలో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్‌లో కార్మిక, పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ శాఖలను నిర్వహించినప్పుడుబీ రెండవది 1947- 52 మధ్యకాలంలో నెహ్రూ మంత్రి వర్గంలో న్యాయశాఖా మంత్రిగా పనిచేసినప్పుడు, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పాలసీలను రూపకల్పన చేయడంలో తన శాఖలకు మార్గనిర్దేశనం చేశారు. 1937లో భారత ప్రభుత్వం కార్మికశాఖను ఏర్పాటుచేసినప్పుడు పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ ఇతర ప్రజా పనుల విభాగాలు కూడా కార్మికశాఖ పరిధిలోనే ఉండేవి. కాబట్టి సాగునీరు, విద్యుదుత్పత్తి, జలవిద్యుత్ ఉత్పత్తి విధానాల రూపకల్పనను 42-46 మధ్య కార్మికశాఖ ఇంఛార్జిగా ఉన్న అంబేద్కర్ చూసుకోవాల్సి వచ్చింది. ఆ క్రమంలో పాలసీ పరమైన అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వాటి ఫలితంగా ఈ కింది ప్రణాళికలు రూపొందాయి.

జలవనరుల అభివృద్ధి, విద్యుత్ ఉత్పత్తికి దేశమంతటికీ వర్తించే నిర్దిష్ట పాలసీ రూపకల్పన: ఈ రెండు అంశాలపై సాంకేతిక, పరిపాలనా అంశాలు పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేశారు. నాడు అట్లా ఏర్పాటైనదే సెంట్రల్ వాటర్ వేస్, ఇరిగేషన్ నేవిగేషన్ కమిషన్ (సీడబ్ల్యూఐఎన్‌సీ). అన్ని రాష్ట్రాలు, ప్రావిన్స్‌ల ప్రభుత్వాల అంగీకారంతో 1945 ఏప్రిల్‌లో ఈ కమిషన్ ఏర్పాటైంది. ఈ మాతృ సంస్థ నుంచే ఇప్పుడున్న కేంద్ర జల సంఘం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ పవర్ మొదలైన సంస్థలు, కేంద్ర విద్యుత్ అథారిటీ ఆ తర్వాతకాలంలో ఏర్పాటైనాయి. కేంద్రం, రాష్ట్రాల నిర్వహణలో ప్రధాన నదీజలాల అభివృద్ధికి అథారిటీలను (River Vally Authority) ఏర్పాటుచేయడం కూడా కీలక నిర్ణయం. ఈ కారణంగానే బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దామోదర్ రివర్ వ్యాలీ అథారిటీ, ఒడిశా రాష్ట్రంలో సోన్ రివర్ వ్యాలీ అథారిటీ, మహానదీ రివర్ వ్యాలీ అథారిటీలు ఏర్పడినాయి. అట్లానే సెంట్రల్ ప్రావిన్స్‌లో చంబల్ రివర్ వ్యాలీ అథారిటీ కూడా ఏర్పాటైంది. మహానది, సోన్ లాంటి అనేక చిన్నా పెద్ద నదులు ప్రవహిస్తున్న ఒడిశా రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోవడం పట్ల అంబేద్కర్ అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో నదీజలాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. 1945 నవంబర్ 9న కటక్‌లో ఒడిశా నదుల అభివృద్ధిపై జరిగిన సదస్సులో తన అభిప్రాయాలను వెల్లడించారు. ఏ ఇతర ప్రాంతానికి తీసిపోని సహజ వనరులున్న ఒడిశా ఇంకా ఎంతమాత్రం అట్లాగే ఉండటానికి వీల్లేదు. బొగ్గు, ఇనుప ఖనిజం, గ్రాఫైట్, బాక్సైట్, సున్నపురాయి, మైకా, వెదురు, కలప లాంటి ప్రాధాన్యం కలిగిన సహజవనరులెన్నో ఒడిశాలో ఉన్నాయి. వీటికిమించి అతి ముఖ్యమైన జల సంపద ఒడిశా ప్రత్యేకత. మహానది, బ్రాహ్మణి, వైతరణి నదులు, వాటి ఉపనదుల సముదాయం కటక్, పూరీ, బాలసోర్ జిల్లాల్లో 8 వేల చదరపు మైళ్ల మేర విస్తరించి ఉన్నాయి.

# భీమసింగి సుగర్స్ రైతులను ఆదుకోండి

## - ఎమ్మెల్యేలను కోరిన అఖిలపక్షం నేతలు



విజయనగరం : జిల్లాలో ఎంతో కీలకమైన,సహకార రంగంలో ఉన్న భీమసింగి సుగరఫ్యాక్టరీ నీ తెరిపించి చెరకు రైతులను,కార్మికుల ను ఆదుకోవాలని సుగరఫ్యాక్టరీ పరిరక్షణ సమితి అఖిలపక్షం నేతలు ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కోలగట్ల వీరభద్రస్వామి లను బుధవారం కలిసి కోరారు, ఎమ్మెల్యేలను కలసినఅనంతరం అఖిలపక్షం నేతలు లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,సీపీఐ రాష్ట్ర ప్రతినిధి ఎం. కామేశ్వరావు,జామి మండలం మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు విలేఖరులతో మాట్లాడుతూ భీమసింగి సహకార చక్కెర ఫ్యాక్టరీ పై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందో తెలియక చెరకు రైతులు,కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని 2021,22 సంవత్సరం ఫ్యాక్టరీ క్రిషింగ్ భీమసింగి సింగి సుగరఫ్యాక్టరీ లోనే నిర్వహిస్తామని గతంలోనే పాలకులు చెరకు రైతులకు మాట ఇచ్చారని,సంవత్సర కాలంగా కార్మికులకు జీతాలు ఇవ్వలేదని,రిటైర్మెంట్ తీసుకున్న కార్మికుల, ఉద్యోగుల కు నేటివరకూ బకాయల చెల్లింపులు చెయ్యలేదని, ఫ్యాక్టరీ ఏరియాలో దాదాపు 40 వేల టన్నుల చెరకు గానుగకు సిద్ధంగా ఉందని, ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి భీమసింగి సుగరఫ్యాక్టరీ నీ తెరిపించాలని,గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దృష్టి కి తెచ్చామని,గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఫ్యాక్టరీ నీ ఆధునీకరణ చేసి రైతులను అదుకుంటామని ఇచ్చిన మాటను గుర్తు చేశామని తెలిపారు, సుమారు 6 కోట్లు ఖర్చు చేసిఉంటే ఫ్యాక్టరీ నేడు క్రెస్సింగ్ కి సిద్ధంగా ఉండేదని వారు స్పష్టంచేశారు.

ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పై తాముకుడా వత్తిడి తెస్తున్నామని,రైతులకు మంచి జరగాలని ముఖ్యమంత్రి మనసు లో ఉందని తెలిపారని అన్నారు,ఫ్యాక్టరీ పరిధిలోని ఎమ్మెల్యే వీరభద్రస్వామి కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు.

త్వరలోనే రైతు సదస్సుఅఖిలపక్షం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు ప్రతినిధులతో భీమసింగి సుగరఫ్యాక్టరీ నీ ప్రభుత్వం తెరిపించాలని కోరుకుంటూ ఫ్యాక్టరీ వద్ద రైతుల తో సదస్సు నిర్వహిస్తామని,ఈ సమావేశానికి తాజా,మాజీ ఎమ్మెల్యే లు,అన్ని స్థాయి ల నేతలను ఆహ్వానించడం జరుగుతుందని,ఈలోగా గ్రామాల వారిగా పర్యటన లు చేస్తామని అఖిలపక్షం నేతలు,భీశెట్టి బాబ్జి,ఎమ్. కామేశ్వర్రావు,బండారు పెదబాబు తెలిపారు.

# అభ్యంతరాలు స్వీకరణకు గడువు ఈ నెల 31 వరకు పొడిగింపు

## - మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు

విశాఖపట్నం : మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వియంఆర్డిఏ) రూపొందిస్తున్న వి.యమ్.ఆర్ మాస్టర్ ప్లాన్ -2041 లో విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లా ప్రజలు అందరు వారి యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలు ఇచ్చుటకు గడువును ప్రజాప్రతినిధులు మరియు ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 31-07-2021 వరకు పొడిగించడమైనది. కావునా ప్రజలు వారియొక్క సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను తెలియజేసి భవిష్యత్ తరాల వారి కోసం ప్రణాళికబద్ధమైన విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ (వి. యమ్. ఆర్) మాస్టర్ ప్లాన్ -2041 తయారీలో తమవంతు తోడ్పాటు అందించవలసిందిగా మెట్రోపాలిటన్ కమీషనర్ పి కోటేశ్వరరావు కోరారు. సదరు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వి ఎమ్ ఆర్ డి ఏ website నందు,వి ఎమ్ ఆర్ డి ఏ , జీవీఎంసీ , విజయనగరం నగర పాలక సంస్థ మరియు విశాఖపట్నం మరియు విజయనగరం కలెక్టర్ కార్యాలయములందు, సంబంధిత మండలాల్లోని ఎమ్ ఆర్ ఓ మరియు ఎంపీడీఓ ఆఫీసు నందు ప్రజల సందర్శనార్థం ఉంచడమైనది. కావున ఆసక్తి గల వారందరూ సదరు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ఉంచబడిన ప్రదేశములు సందర్శించి తమ యొక్క సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను వియంఆర్డిఏ వెబ్ సైట్ : www.vmrda.gov.in మరియు ఈ-మెయిల్ : vmr-damp2041@gmail.com ద్వారా గాని తపాలా మరియు 9866076938 ద్వారా గాని తెలియజేయవచ్చును. అదేవిధంగా వాట్సప్ ద్వారా హై-డెఫినేషన్ మొబైల్ కాంపిటబిలటీ మాస్టర్ ప్లాన్ మ్యాప్ ల కొరకు 9866076938 ఫోన్ నంబర్ కు సంప్రదించగలరని, ఇప్పటివరకు గూగుల్ వెబ్ సైట్, ఈ-మెయిల్ తదితర మధ్యమాలు మరియు సంస్థ నందు ఉంచిన డ్రాప్ బాక్స్ ద్వారా సుమారు 1553 సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలు అందినట్లు వాటిన్నన్నింటిని పరిశీలించిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని మెట్రోపాలిటన్ కమీషనర్ తెలిపారు.

# సర్వేకి వచ్చి ఇంటి పత్రాలు ఎందుకు తీసుకుంటున్నారో చెప్పాలి

## ... జనసేన ఉత్తర నియోజకవర్గం నాయకుడు డాక్టర్.బొడ్డేపల్లి రఘు



విశాఖ సిటీ : విశాఖను మురికివాడల రహిత నగరాన్ని చేస్తామని చెప్పే ప్రభుత్వానికి నిరుపేదల ఇంటి పత్రాలతో పనేంటని జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ చైర్మన్ జనసేన విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు ప్రశ్నించారు. జీవీఎంసీ మురికివాడను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడం మంచిదేనని అయితే ఆయా ప్రాంతాలలో సమస్యలు గుర్తించడం అక్కడ కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు ఇతరత్ర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలి తప్ప ఇలా అందరి నుంచి ఆస్తి పన్నులు కాగితాల తో పాటు వారి బ్యాంక్ పుస్తకం వరకు అన్ని రకాల పత్రాలను ఎందుకు తీసుకుంటూన్నారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.అభివృద్ధి పేరిట నిరుపేదలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయమై జనసేన పార్టీ తరపున ప్రజల పక్షాన ఉన్నత అధికారులకు లేఖ రాసి వివరణ అడగడం జరుగుతుందని చెప్పారు.ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడేందుకు జనసేన ఎప్పుడు ముందుంటుందని గుర్తుచేశారు.

# పంచాంగం

| మాసం : ఆషాడం; తిథి :షష్టి రా.తె.4.09; ఉత్తర రా.2.20; వ.ఉ.9.57ల 11.30. | గురువారం 15-07-2021 |
|---|---|

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టుకుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
**సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాలనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.



వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర ఇంఛార్జి రాజ్యసభ సభ్యులు విజయ్‌సాయి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛము అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి గ్రేటర్ విశాఖ యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ. అనంతరం కొండా రాజీవ్ గాంధీకి కొన్ని అంశాలపైనా విజయ్‌సాయి రెడ్డి దశ దిశా నిర్దేశం చేయడం జరిగింది.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ (రాజ్యసభ)వి.విజయ సాయి రెడ్డి ని విశాఖ గవర్నర్ బంగ్లా లో మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కంచరణ గాయత్రీ

# సింహగిరి ని దేదీప్యమానంగా తీర్చిదిద్దండి

## సింహాచలం ఈవోకు ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు సూచనలు



సింహాచలం : ప్రపంచంలోనే రెండు అవతారాల కలయికతో కూడిన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంను పూర్తి స్థాయిలో దేదీప్తిమానముగా అభివృద్ధి చేసేందుకు ఆలయ అధికారులు కృషి చేయాలని ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కోరారు.. ఈ మేరకు బుధవారం ఆలయ ఈవో ఎంవీ సూర్యకళ చేతుల మీదగా ప్రత్యేక ఆహ్వానితులు కు గుర్తింపుకార్డులను అందజేశారు,,, ఈ సందర్భంగా పలువురు ప్రత్యేక ఆహ్వానితులు ఈవోకు పలు కీలక సూచనలు చేశారు,, అప్పన్న ఘాట్ రోడ్ లో ఉన్న తిరునామాలు ప్రస్తుతం లేకపోవడం వల్ల దూర ప్రాంతాల నుంచి భక్తులు స్వామిని స్మరించుకునే అవకాశం లేదని ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు ఈవో కి వివరించారు.. గతంలో ఈ తిరునామాలు ఘాట్ రోడ్డులో విద్యుత్ దీపాలంకరణలతో ఉండటంవల్ల సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తిరునామాలకు నమస్కరించుకుని స్వామిని దర్శించు కున్నంత అనుభూతి పొందేవారిని గంట్ల శ్రీనుబాబు ఈఓ కి తెలిపారు. తక్షణమే ఘాట్ రోడ్డు లో తిరునామాలు ఏర్పాటు చేయాలని,, అవసరమైతే ఇందుకు దాతల సహకారం తీసుకోవాలని శ్రీనుబాబు ఈఓ కి సూచించారు,, ఇక ఆలయంలో తిరుమల తరహాలో సాంప్రదాయమైన ముగ్గులు వేయించాలని మరో ఆహ్వానితులు ఎస్ కే రత్నం కోరారు,, ప్రస్తుతం ప్రతి రోజు తాత్కాలిక ముగ్గులు వేయడం వల్ల అవి అందంగా లేవని కొన్ని చోట్ల మాత్రమే అవి కూడా వేస్తున్నారని రత్నం తెలియజేశారు,,,, భక్తులకు పూర్తిగా మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేయాలని వీరు కోరడం ఈవో ను జరిగింది ప్రత్యేక ఆహ్వానితులుకు గుర్తింపు కార్డులు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన గంట్ల శ్రీను బాబు, మేడిద మురళీకృష్ణ, ఎస్ కే రత్నం,దశమంతుల మాణిక్యాలరావు, యండమూరి విజయలకు ఈవో చేతులు మీదుగా గుర్తింపు కార్డులు అందచేశారు..దేవస్థానం సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి లో కూడా అందరు భాగస్వాములు కావాలని ఈవో కోరారు..అనంతరం హుండీలు లెక్కింపు లో వీరంతా పాల్గొన్నారు...

# బాల్యం పిఓ సంగం దొరబాబుకు సత్కారం



భీమునిపట్నం : స్థానిక మునిసిపల్ హైస్కూల్ లో బుధవారం స్కూల్ సూపర్ వైజర్ సంగం దొరబాబుకు జివియంసి బాల్యం పిఓ గా పదోన్నతి పొంది నందున ఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యా యులు చెట్టి సింహాచలం ఆధ్వ ర్యంలో సంగం దొరబాబు ను ఘనంగా సనానిం చారు.

దొరబాబు మాట్లాడుతూ జీవీ ఎంసీ బాల్యం పి ఓ గా పదోన్నతి పొందడం ఎంతో సంతోషకరమని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో పాఠశా ఉపాధ్యా యులు అల్లాడ శ్రీనివాసరావు, సుజాత కుమారి,అల్తి రామకృష్ణ, వెంకటరావు, మరగడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి లో డెంగ్యూ

## - అప్రమత్తత అవసరం అంటున్నా డిఎమ్ఓ మణి



దేవరాపల్లి : మండల కేంద్రంలోని యాదవ కాలనీలో వారధి ఆశారేఖ (11) డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో విషయం తెలుసుకున్న జిల్లా మలేరియా నివారణాధికారి డాక్టర్ వై. మణి బుధవారం సందర్శించారు. ఆ వీధిలో చుట్టుపక్కల ఉన్న వారిని పిలిచి డెంగ్యూ బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె మాట్లాడారు. డెంగ్యూ జ్వరం డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే దోమలు వల్ల కలిగే వ్యాధి, లక్షణాలు సాధారణంగా సంక్రమణ తరువాత మూడు నుంచి 14 రోజుల తర్వాత ప్రారంభమవు తాయన్నారు. ఇందులో అధిక జ్వరం తలనొప్పి, వాంతులు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉంటాయి.ఆరోగ్యం మెరుగు పడటానికి సాధారణంగా రెండు నుంచి ఏడు రోజులు పడుతుంది. దీనిని డెంగూ హెమరేజిక్ జ్వరమని కూడా పిలుస్తారు. అందువల్ల ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన దోమతెరలను వాడలని ఆమె సూచించారు.

**జిల్లాలో 137 డెంగ్యూ కేసులు నమోదు**

ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ వ్యాధిగ్రస్తులు కోలుకుంటున్నారని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వ్యాధి బారిన పడకుండా ప్రజలలో అవగాహన కలిగేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డాక్టర్ ఎస్. లలిత, ఏఎన్ఎం ముంతాజ్ బేగం, తదితర వైద్య బృందం ఆమె వెంట ఉన్నారు.

# భూవివాదాలలో వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు...

## కొయ్యూరు సిఐ స్వామినాయుడు, తహశీల్దార్ తిరుమలరావు



మాట్లాడుతున్న సిఐ స్వామినాయుడు

కొయ్యూరు : భూవివాదాల్లో తలదూర్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కొయ్యూరు సిఐ స్వామినాయుడు, తహశీల్దార్ తిరుమలరావు అన్నారు. బుధవారం బాలారం గ్రామంలో మురుకుర్తి కుటుంబ సభ్యుల మధ్య భూవివాదాన్ని పరిష్కరించేందుకు గ్రామానికి వెళ్లి మురుకుర్తి కుటుంబ సభ్యులు, ఆ గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి తగువులు, గొడ వలు పడకుండా సామరస్యంగా ఈ వివా దాన్ని పరిష్క రించుకోవాలని ఇరు వర్గాలకు తహశీల్దార్ సూచించారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఇరువర్గాల వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని సిఐ స్వామినాయుడు తెలిపారు. శాంతి భద్రత లకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, వీఆర్వో ఈశ్వరరరావు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగిన విఆర్ఎల దీక్ష

గొలుగొండ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొలుగొండ మండల తహశీల్దార్ కార్యాలయం విఆర్ఏలు చేపట్టిన ఆందోళన కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. అర్హులైన వారికి విఆర్ఏలుగా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. వీఆర్ఏల నామినీలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.




# అయ్యా! మా గోడు వినే నాధుడే లేడా?

## - అర్థాంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణ పనులతో అవస్థలు పడుతున్న బాటసారులు

## - అధికారులకు తెలియజే స్తున్నా..నిమ్మకు నీరెత్తే వైనం



అనంతగిరి : అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయితీకి చెందిన, భీమవరం-బిళ్లకోట గ్రామాలకు మధ్యలో అర్ధాంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణ పనుల కారణంగా ఈ ప్రాంత ప్రజలు పలు ఇక్కట్లను ఎదుర్కొంటు న్నారు. వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతానికి వస్తున్న ఒక్కగాను ఒక్క ఆర్టీసి బస్ కూడా నిలిచిపోయింది. మా గ్రామాల్లో ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొంటే కనీసం అంబు లెన్సు కూడా రాలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇదే పంచాయితీ, భీమవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాధమిక చికిత్స నిమిత్తం అనారోగ్యానికి గురైన ఎంతో మంది రోగులు వస్తుంటారు. ఈ క్రమంలో గర్భిణీ స్త్రీలకు/ ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడి వారిని జిల్లా ఆసుపత్రికి తరలించాల్సి వస్తే, ఇక అంతే సంగతి. ఇటీవలే కురుస్తున్న వర్షాల కారణంగా ఈ సమస్య ఇంకా తీవ్రంగా మారడం చాలా విచార కరం. అగమ్య గోచరంగా ఉన్న మా ప్రాంత ప్రజల ఇబ్బందు లను పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకునే నాధుడే కరువాయే ఏదైన ప్రమాదం వాటిల్లి ప్రాణ నష్టం జరిగితే గాని అధికారులు చొరవ తీసుకోమని మొండి చేస్తే, అలాంటి ప్రాణనష్టం అతి తొందరలో జరుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదుకాబట్టి గౌరవ అరకు నియోజకవర్గ శాసన సభ్యులు పాల్గుణ సంభదిత సమస్య పై వెంటనే స్పందించి, తక్షణ పరిస్కారం చూపి, మా ప్రాంత ప్రజలకు, రోడ్డు వేయించ గలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర స్థాయిలో 4 పతకాలు సాధించి బాక్సర్లు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : విశాఖపట్నం స్పోర్ట్స్ అథారిటీ సెంటర్ లో జరిగిన స్టేట్ యూత్ బాక్సింగ్ సెలెక్షన్స్ లో కొలుకుల కృష్ణ వేణి (63 కేజిలు) విభాగంలో బంగారు పథకం సాధించగా, బాలురు విభాగంలో వంగా సాయి (63 కేజిలు) కాంస్య పతకం, నాయుడు (75 కేజిలు) లో కాంస్య పథకం సాధిం చారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు తెలిపారు. కరోనా టైం లో కూడా ఆన్లైన్ ట్రైనింగ్ మరియు సొంతంగా ఇంటివద్దనే కఠిన సాధన చేసిన రాష్ట్ర బాక్సింగ్ మెడలిస్టులను అభినం దిస్తూ ఆయన మాట్లా డుతూ.. ప్రస్తుతం ఉద్యోగం రావాలంటే స్పోర్ట్స్ కోటా తప్పని సరి అవుతుందని, టీచర్ ఉద్యోగం నుండి ఆర్మీ డిఫెన్సె గ్రూప్స్ , బ్యాంకులు ఇతర సచివాలయ ఉద్యోగాలకు కూడా స్పోర్ట్స్ మెరిట్ లో ఉద్యోగాలు పొందు తున్నారన్నారు. నేషనల్ కు అర్హత సాధించిన కోలుకుల కృష్ణ వేణి (63కేజిలు) 18 సం.ఎ ను నేషనల్ లో మెడల్ తీసుకు రావాలని అభినందిం చారు. కృష్ణ వేణి సోనేపట్, హర్యానాలో ఈ నెల 18 నుండి 24 వరకు జరుగు యూత్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్ లో ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ జట్టు తో పాల్గొనుంది.

ఈ టీం 15 న విశాఖ నుండి బయలుదేరుతున్నారు. ఇందులో మెడల్స్ సాధించిన వారికీ నగదు అవార్డుల తో పాటు ఉద్యోగం కూడా వస్తుందని ద్రోణాచార్య అవార్డీ వెంకటేశ్వర రావు గారు తెలిపారు.

# తిరస్కరించిన ఫారెస్ట్ పోడు భూముల పట్టాలు ఇవ్వాలి

## సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దీసరి గంగరాజు



అనంతగిరి : అనంతగిరి మండలం అనంతగిరి ఫారెస్టు రేంజ్ (రేంజర్) పరిధిలోని తిరస్కరించిన ఫారెస్టు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రగవరపుకోట అనంతగిరి రేంజ్ కార్యాలయం లో) ధర్నా చేయడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలం పరిధిలో కొత్తురు. 55 మందికి పెద్దబిడ్డ.85 మందికి అనంతగిరి. 5 మంది ఎగువశోభ. 3గరు గుమ్మ. లంగుపర్తి. 40 మంది వాలాసి. వేంగడ పంచాయతీలలో కొన్ని అభ్యంతరాల కారణంగా తిరస్కరించ బడ్డాయి వాటిని వెంటనే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని అనంతగిరి రేంజ్ ర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన అనంతరం రీ సర్వే చేసి పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో కొత్తురు సర్పంచ్ సార. సీతాయ్య అనంతగిరి మాజీ వైస్ సర్పంచ్ జన్ని. గుండు. మామిడి. కృష్ణ. బి. హరిమూర్తి. కె. భీమన్న. జి. బాలరామ్. జి. లక్ష్మనరావు. శ్రీరాములు. భీర్స్. బి.భీమన్న. పి.సింహాచలం మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు,

# జీవో నెంబర్ 3 పై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోకు నిరసనగా

## పాడేరు ఐటీడీఏ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష



పాడేరు : జీవో నెంబర్.3 పై ప్రభుత్వం జారీచేసిన "మెమో" రద్దు చేయాలని - షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, జీవో నెంబర్ 3 పై సుప్రీం కోర్టులో కేసు విచారణ కొనసాగుతుండగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను (మెమో) వెంటనే ఉపసంహరించుకోవాలనీ కోరుచున్నాము. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ క్లాజ్ 1 ప్రకారం రూపొందించబడిన జీవో నెం.3 ని సుప్రీం కోర్టు కొట్టివేయడం ద్వారా ఉద్యోగ నియామకాలకు మాత్రమే కాకుండా ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అన్ని రకాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. సుప్రీంకోర్టు తీర్పు ఆసరగా చేసుకుని ఉద్యోగుల పేరిట షెడ్యూల్ ప్రాంతాల్లో ఇతర ప్రజలను (షెడ్యూల్ తెగలు కాని వారిని) బలవంతంగా షెడ్యూల్ ప్రాంతాలలో చొప్పించడం ద్వారా ఐదవ షెడ్యూల్, 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి చట్టాలు స్ఫూర్తి దెబ్బతింటుంది. ఈ చట్టాలు స్ఫూర్తి దెబ్బతీస్తే ఆదివాసుల మనుగడకే ముప్పు ఏర్పడుతుంది. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి ఆదివాసులకు అండగా ఉంటామని ప్రకటించిన ప్రభుత్వం మెమో జారీ చేయడం విస్మయానికి గురి చేసింది. షెడ్యూల్డ్ ప్రాంతంలో ఇతర ప్రజలు (ఆదివాసేతరులు) ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వలసలు, బొగస్ సర్టిఫికెట్లు పెరిగిపోయి చదువుకున్న ఆదివాసి నిరుద్యోగ యువతకు దక్కవలసిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కొల్లగొడు తున్నారు.ప్రత్యేక పరిస్థితుల ద్వారా 5వ షెడ్యూల్ లోని క్లాజు 1 ద్వారా రూపొందించిన జీవో నెం.3 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసులు పొందిన కొద్దిపాటి ఉపాధ్యాయ ఉద్యోగాల వలన దేశంలోని మొత్తం రిజర్వేషన్లకు విఘాతం కలిగినట్టు భావించడం సరికాదు.అంతేకాకుండా భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుండి (1950 జనవరి 26) నేటి వరకు ఉన్నతమైన ఉద్యోగాల్లో (ఐఏఎస్, ఐపీఎస్, గ్రూపు-1 గ్రూపు-2 మొదలైన) సర్వీసు ఉద్యోగాలలో అర్హులైన ఆదివాసులు లెరన్న నెపంతో ఆ ఉద్యోగాలను ఇతర కులాలకు మళ్లీస్తున్నారు. ఆ లెక్కన ఆంధ్రప్రదేశ్లో జీవో నెం.3 ద్వారా గత 20 ఏళ్లుగా పొందిన ఉపాధ్యాయ ఉద్యోగాల వల్లనే దేశం మొత్తం రిజర్వేషన్లకు ప్రమాదం ఏర్పడిందని న్యాయస్థానాలు భావించడం దురదృష్టకరం భావిస్తున్నాము.కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను ఉపసంహరించుకుని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో షెడ్యూల్ ప్రాంత ఆదివాసులకు ప్రత్యేక ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించ వలసిందిగా కోరుచున్నాము.

**డిమాండ్స్**: 1. జివో నేం.3 పై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన "మేమో"ను తఆక్షణమే రద్దు చేయాలి

.2. షెడ్యూల్డ్ ప్రాంత ప్రత్యేక ఉద్యోగ నియామకాల చట్టం చెయాలి.

3. నూతన జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి, షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రత్యేక "డిఎస్సి"నీ ప్రకటించాలి. అలాగే 2008 డీఎస్సీ ద్వారా అర్హత సాధించిన ఎస్టీ అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలి.ఈ దీక్ష శిబిరంలో జేఏసీ జిల్లా కోకన్వీనర్ రామారావు దొర, సలహాదారులు ఎస్ గంగరాజు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్ నాగభూషణం రాజు మేధావుల కమిటీ సభ్యులు చిట్టపులి శ్రీనివాస్ పడాల్, సోమేలి సింహాచలం, కోడా సింహాద్రి, ముఖి శేషాద్రి ,గిడ్డి వరలక్ష్మి, ఎస్ సింహాచలం, గురుదొరా, జవ్వాది సూర్యనారాయణ, శెట్టి శాంతకుమారి, మౌలిక నానమ్మ, ర్షుడి రవణమ్మ, జే మేనక, జాన్, డి సన్యాసిరావు, లో చలి రామకృష్ణ, డే పూరి శశి కుమార్, కిషోర్ కిరసాన్ని, బూడిదె సుమన్, వి నాని, పాడేరు మాజీ శాసనసభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి, సివ్వేరి దొన్నుదొర, కూర్తతాడి రామారావు, కంబిడి నీలకంఠం, లకె మహాదేవ్, బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండు రంగ స్వామి, ఆదివాసీ ప్రజా చైతన్య సంఘం అధ్యక్షులు పాడి లోవరాజు ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజు, మర్రిచెట్టు పోతురాజు, కూడా రాధాకృష్ణ కంబిడి లతా కుమారి, కుర్ర సరస్వతి, ఈ కార్యక్రమంలో తదితరులు అనేకమంది పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల పాఠశాల నమోదు కార్యక్రమం




భీమునిపట్నం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం అవరణ లో ఉన్న భవితా సెంటర్ లో బుధవారం దివ్యాంగ విద్యార్థుల పాటశాల నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భవితా పాటశాల నుండి పెద్ద బజార్ మార్కెట్ ఏరియాలో ర్యాలీనీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నమ్మివాని పేట గ్రామం నుండి ముగడ ప్రణీత అనే దివ్యాంగ విద్యార్థిని భవితా సెంటర్ లో చేరింది.

ఈ కార్యక్రమంలో భవితా సెంటర్ విద్యార్థులు ఐఈఆర్పీ లు కేజియా కుమారి సిజివి లు పాల్గొన్నారు.

### వేడుకగా శ్రీ జగన్నాథ స్వామి

## రథయాత్ర మహోత్సవాలు



విశాఖపట్నం : విశాఖ టౌన్ కొత్త రోడ్డు లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం సన్నిధిలో రథ యాత్ర మహోత్సవాల సందర్భంగా రెండో రోజు శ్రీ జగన్నాథ స్వామి వారు లికూర్మావతారలి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళ ధ్వని, వేద మంత్రోచ్ఛరణతో శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీ జగన్నాథచార్యులు శ్రీ రంగనాథ చార్యులు వారి బృందం సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారికి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుత కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా ఆలయంలో భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా సామాజిక దూరం పాటించేటట్టు క్యూ లైన్లు, హ్యాండ్ సానిటైజర్ ఏర్పాటు చేయడం జరిగింది.

### ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో

## మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబుకు ఘన సత్కారం



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు అధ్యక్షతన బుధవారం మన ఆంధ్ర ప్రదేశ్ చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు మిజోరం రాష్ట్రానికి కొత్త గవర్నర్ గా నియమించి నందుకు సంఘం సభ్యులు అందరూ కలిసి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమొంటో ను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత వెంకటేశ్వర రావు కోట రమేష్ నర్సింగ్ రావు మధుసూదన్ రమేష్ చిన్న అప్పారావు రమణ రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

## రక్తదాన ప్రాధాన్యతపై ప్రచారం అవసరం




విజయనగరం : జిల్లాలో రక్తహీనత వల్ల అనేకమంది గర్భిణీలు ప్రాణాపాయ స్థితికి వస్తున్నారని..అలాగే వివిధ ప్రమాదాల కారణంగా రక్త అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందిచాల్సి అవసరముందని ఈ దశలో రక్తదాన ప్రాధాన్యతపై ప్రచారం చేసి రక్తనిధిని పెంచాలని ఏ.టి.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక విజయ బ్లడ్‌బాంకులో బుధవారం ఉదయం డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం బ్లడ్ డోనర్స్ క్లబ్, ఏ.టి.కె సంస్థ సంయుక్త నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.విజయభాస్కర్ రక్తదాన ప్రాధాన్యతపై ప్రచారం చేసి యువతీ యువకులు రక్తదానాన్ని ఇచ్చేవిధంగా వారికి అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని 44వసారి అనిల్ బాబు రక్తదానాన్ని ఇచ్చారు.

అబ్దుల్ రవూఫ్, మేము న్నాం స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు సంతోష్ కుమార్, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం బ్లడ్ డోనర్స్ క్లబ్, జిల్లా కన్వీనర్ సయ్యద్ తాజ్, కో-కన్వీనర్ రాహిల్, టౌన్ బాధ్యులు అవనాపు షణ్ముక,నిర్వహించారు. మహమ్మద్ ఇస్మాయిల్, నాగూర్, రమేష్, పవన్‌కుమార్, మనోజ్, ఖాదర్ శివ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్

- అక్రమ మైనింగ్ లపై త్వరలో కమిటీ ఏర్పాటు : దుర్గేష్




అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని బుధవారం జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా నూతన అధ్యక్షుడు కందుల దుర్గేష్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.శ్రీ స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదము ను అందజేశారు. దర్శనం అనంతరం స్థానిక రాఘవేంద్ర రెసిడెన్సీ నందు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జనసేన జిల్లా అధ్యక్షుడిగా అన్నవరం సత్యదేవుని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రాబోయే 2024 ఎన్నికలకు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న 19 నియోజకవర్గాల కి 17 నియోజకవర్గాలు జనసేన పార్టీ విజయం సాధించేలా కృషి చేసి జిల్లాలో జనసేన జెండా ఎగర వేస్తామని తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి ఇన్చార్జిలు ఏర్పాటు చేసి ప్రతి నెల 5వ తేదీన మీటింగ్ లు పెట్టి గ్రామస్థాయిలో కమిటీని నియమించి పార్టీని మరింత పటిష్టం చేస్తామని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఏమాత్రం పెద్దగా ఉపయోగపడటం లేదు అని, రాష్ట్రంలో అక్రమ మైనింగ్ లు ఎక్కువైపోయాయని. వాటి మీద జనసేన ప్రత్యేక కమిటీలు వేసి వాటిని అరికట్టే కార్యక్రమం చేస్తామని, రాబోయే రోజుల్లో రాజమండ్రి లో జరుగు నగర పాలక సంస్థ ఎన్నికల్లో జనసేన పార్టీ మేజర్ పీఠం దక్కించుకునేందుకు కృషి చేస్తానని దానికి ప్రతి కార్యకర్త ఒక టీం గా ఏర్పడి ముందుకు నడపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం. నానాజి,ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ వరుపుల.తమ్మయ్యబాబు,పెద్దాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ మాకినీడి.శేషు కుమారి,మరియు స్థానిక జనసేన పార్టీ నాయకులు బండారు రామారావు, జిల్లా ఇన్‌ఛార్జిలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న ను దర్శించుకున్న పలువురు ప్రముఖులు







సింహాచలం : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారిని రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన చెన్నైనుంచి వచ్చి.శ్రీస్వామివారిని దర్శించుకుని...

వేద ఆశీర్వాదం పొందారు. తమ వివాహం సింహాచలం ఆలయంలోనే జరిగిందని స్వామివారి ఆశీస్సులతో రైల్వే చీఫ్ ఇంజనీర్ స్థాయికి ఎదిగానని చెప్పుకొచ్చారు. ఆలయం స్థలపురాణం, వాస్తు, శిల్పకళల గురించి పలు విషయాలను ఆయన తెలుసుకున్నారు.

జిల్లా న్యాయమూర్తి వాసుదేవరావు మరికొందరు న్యాయ మూర్తులు, ఐటీడీఏ సీతంపేట కుటుంబ సభ్యులు సహా పలువురు ప్రముఖులు శ్రీస్వామివారి ఆశీస్సులు పొందారు.

### అన్ని నియోజకవర్గాల్లోను వర్చువల్ గా బీజేపీ

## పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం




విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం అన్ని నియోజకవర్గాల్లోను వర్చువల్ గా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతాపార్టీ విశాఖపట్నం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్.మాధవ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంటు జిల్లా లో ఉన్న ప్రధాన సమస్యలపై మరియు స్థానిక సమస్యలను గుర్తించి, రానున్న కాలంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి, ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజా ఉద్యమాలను చేయడానికి నిర్ణయించడం జరిగింది. విశాఖ నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ గురించి, మురికివాడల సమస్యల గురించి, 22A జాబితాలో ఆస్తులు ఉన్న యజమానులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో చర్చించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో విశాఖకు వివిధ రూపాలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించకుండా, కేటాయించిన నిధులను ఇతర కార్యక్రమాలకు వినియోగించి, అభివృద్ధిని కుంటు పరిచిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమ దుర్మార్గ పాలనను భారతీయ జనతా పార్టీ కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తోంది. కేంద్ర ప్రభు త్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి ఆక్సిజన్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించడం, రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ మరియు రాష్ట్రంలో కోవిడ్ వాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని, అందుకుగాను ప్రధాని మోదీ కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సభాముఖంగా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కొమరగిరి సుహాసిని ఆనంద్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇన్చార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం నాగేంద్ర, ఎం విజయానంద రెడ్డి, సీనియర్ నాయకులు సాగి కాశీ విశ్వనాధ రాజు, టి.సుబ్బరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎస్ఆర్‌కెఎస్.జగపతి రాజా బహదూర్, ప్రసాద్ వి ఎస్ ఎన్ కొప్పిశెట్టి, పాలిమేర శ్రీనివాస్, జె.దామోదర్ యాదవ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

అంగన్‌వాడీ వర్కర్ల కోర్కెల దినం సందర్భంగా ధర్నా, ర్యాలీ



పెద్దాపురం : దేశ వ్యాపితంగా అంగన్‌వాడీ వర్కర్ల కోర్కెల దినం సందర్భంగా పెద్దాపురం అంగన్‌వాడీ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రాజెక్ట్ కార్యాలయం దగ్గర జరిగిన ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పి. సావిత్రి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రాజెక్ట్ కార్యదర్శి దాడి బేబి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డి.క్రాంతి కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లను సెంటర్స్ నుండి గెంటేసే పని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని అన్నారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యావిధానంలోకి కేంద్రం చొరబడి రాష్ట్రాల హక్కులను అరించే పని ప్రారంభవంచిందని అన్నారు. కేంద్రం ఏమి చెబితే దానికి రాష్ట్ర ప్రభుత్వం తల ఊపుతుందని అన్నారు. 30 మంది కన్నా పిల్లలు తక్కువ ఉంటే పాఠశాలలూ మూసేస్తామని అనడం అంటే విద్యార్థులను చదువులకు దూరం చేయడం అనే అన్నారు. నూతన విద్యా విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 3లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ కింద లని డిమాండ్ చేసారు. టిఎ బకాయిలు, సెంటర్ అద్దె బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కరోనా సమయంలో సేవ చేసి ప్రమాధానికి గురైన అంగన్ వాడీ వర్కర్లకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మమణి, ఉమామహేశ్వరి, సత్యవేణి, సిహెచ్. రత్నం, జి.రత్నం, ఎ.గంగాభవానీ, సుజాత, కె.అమ్మాజీ, గంగాదేవి, హైమావతి పాల్గొన్నారు.

# దిశ యాప్ అవగాహన సదస్సు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు ఐ.పి.యస్ వారి యొక్క ఆదేశాలపై పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అరిటకుల శ్రీనివాసరావు గారు ప్రత్తిపాడు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు గారి ఉత్తర్వులు మేరకు గురువారం అన్నవరం ఎస్ఐ రవికుమార్ మరియు కత్తిపూడి గ్రామ పెద్దలు గార్లు మహిళలు / బాలికలపై జరుగుతున్న అఘాయిత్యా లకు అడ్డుకట్ట వేయడానికి ప్రయోగించే సాధనం దిశ యాప్ ని గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మహిళా పోలీసులు మహిళా మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశ యాప్ వల్ల కలిగే ఉపయోగాలు గురించి వార్డు మహిళా పోలీసులు గ్రామ మహిళా పోలీసులు ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కల్పించి మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్ లో లో దిశ యాప్ డౌన్లోడ్ చేసి లాగా ప్రత్యేక కార్యాచరణ ప్రణా ళిక అమలు ను మహిళా పోలీస్ సిబ్బంది దిశ యాప్ ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిం చడం జరిగింది.

ఈ కార్య క్రమంలో ద్వారా అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ కత్తిపూడి గ్రామం మహిళలతో వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో లో లో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో అన్నవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజనులు బ్రతుకు తెరువు కోసం

# చిన్న షాపులు నిర్మించుకుంటే వాటిని కూల్చడం ఘోరం

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిలో సురేంద్ర







అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం : హుకుంపేట మండల కేంద్రంలోగిరిజనమహిళ కొర్లబు సూర్యమని, భర్త గోపాల్ ఉపాధిలేక అప్పుచేసి 2 లక్షలు పైగా ఖర్చు పెట్టి షాప్ నిర్మిస్తున్న వాటిని స్థానిక రెవిన్యూ అధికారులు కూల్చివేచిన షాప్ ను ఈరోజు సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కిల్లోసురేంద్ర పరిశీలించడమైనది. అనంతరం న్యాయం చేయాలని 9 రోజులుగా దీక్షలు చేస్తున్న బాధిత కుటుంబాల దీక్షకు మద్దతు తెలపడమైనది.

అనంతరం మాట్లాడుతూ ఇళ్ల పట్ట కల్గివుండి షాప్ నిర్మిస్తున్న గిరిజన మహిళ షాప్ అన్యాయంగ కూల్చివేసి రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలిషాప్ కూల్చివేతతో నష్టపోయిన బాధిత కుటుంబానికి నష్టపరిహారంచెల్లించాలిషాప్ నిర్మంసుటకు బాధిత కుటుంబానికి వెంటనే అనుమతి ఇవ్వాలి హుకుంపేటలోని గిరిజన మహిళ షాప్ కూల్చివేత సమస్య పై ఐటిడిఎ పీవో,సబ్ కలెక్టర్ జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని 1/70 అమలుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్రకమిటి సభ్యులు కిల్లోసురేంద్ర డిమాండ్ చేయడమైనది.

ఈకార్యక్రమంలో సీపీఎం హుకుంపేట మండలకార్యదర్శి వి.లష్మన్ రావు గిరిజనసంగం మండల కార్యదర్శి టి.కృష్ణారావు.సీపీఎం మండలనాయకులు ఎస్.కొండలరావు బాదిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్ పునరుద్ధరణ చట్టం చేయండి



పాడేరు : గిరిజనులకు నూరుశాతం రిజర్వేషన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసి, రాష్ట్రపతి ఆమోదం తీసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్ట గొల్లి భాగ్య లక్ష్మి గారికి జిఓ నెంబర్ 3 సాధన కమిటీ డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని సర్పించారు. పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భాగ్యలక్ష్మికి సాధన కమిటీ వినతిపత్రం సమర్పించారు.గిరిజన సలహా మండలి(టి.ఏ.సి) లో గిరిజనుల రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తామని 5వ షెడ్యూల్డ్ క్లాజ్ 2 ప్రకారమే రాష్ట్రపతి గారి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, టి.ఏ.సి చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించిన పై టి.ఏ.సి లో చర్చించాలని, రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ను అమలు ఎలా చేస్తారని ప్రభుత్వం మెమో జారీ చేసిందని,ప్రభుత్వ మెమో ఆధారంగా పాడేరు ఐ. టి.డి.ఏ పిఓ గారు 12 మంది గిరిజన అభ్యర్థులకు 2008 డిఎస్సి లో ఎంపిక కాబడిన నియామక ఉత్తర్వులను నిలుపుదల చేసారని,రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో ను రద్దు చేయండి లేదా తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన నూతన జాబ్ క్యాలెండర్ వల్ల గిరిజనులకు ఉపయోగం లేదని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది.గిరిజనుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.జూలై 23 న టి.ఏ.సి లో చర్చిస్తాం.ముఖ్యమంత్రి గారి దృష్టిలో కలుస్తాం. జూలై 23 న జరిగే టి.ఏ.సి సమావేశంలో జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ పునరుద్ధరణకు చర్చిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో కి తీసుకుని వెళ్లి సమస్యలు కలుస్తామని హామీ ఇచ్చారు.2008 డిఎస్సి నియామక ఉత్తర్వులపై విశాఖపట్నం విద్య శాఖ అధికారులతో సంప్రదింపులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.అప్పలనర్స, స్టేట్ జనరల్ సెక్రెటరీ కె.కాంతారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.నిలకంఠం,జిల్లా అధ్యక్షుడు ఆర్.జగన్మోహన్ రావు, పిజి హెచ్.ఎం అధ్యక్షుడు శెట్టి పూర్ణచంద్రరావు, రాష్ట్ర కమిటీ నాయకులు కె.కె జయప్రసాద్, వి.కొండబాబు, కొర్ర సత్యారావు, కొమ్మ భాస్కరవు,జె.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట మత్స్యకారుల జీవనానికి గండికొట్టొద్దు

## మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు

భీమునిపట్నం : వి.ఎమ్.ఆర్.డి.ఏ. మాస్టర్ ప్లాన్ ప్రకారం భీమిలి బీచ్ లో రోడ్డుల అభివృద్ధి పేరిటా మత్స్యకారులను తీరం నుండి వెల్లగొట్టే ప్రయత్నం చేయొద్దని స్థానిక మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు అన్నారు. బుదవారం భీమిలి జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణకు ఎగువపేట, బోయవీధి, తోటవీధి మత్స్యకారులు వినతిపత్రం సమర్పించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడతూ సముద్రమే జీవనాధారంగా చేసుకొని ఎన్నో తరాలనుండి తీరప్రాంతంలో బ్రతుకు చున్నాము. మా విలువైన వేట సామాగ్రి అయిన పడవలు, వలలు, తెర చాపలు మరియు ఇతర సామాగ్రిని తీరం ఒడ్డునే పెట్టుకొని బ్రతుకు చున్నాము. విపత్తుల సమయంలో ఎప్పటి కప్పుడు వేట పరికరాలను కాపాడుకుంటూ జీవిస్తూ నేటికి ప్రయాణం ఇలానే సాగుతుందని అన్నారు.భీమిలి మున్సిపాలిటీగా ఉండేటప్పుడు అప్పటి జనాభా కేవలం 5,000 మంది మాత్రమే ఉండేవారు. నేడు 70,000 జనాభా దాటి ఈ ప్రాంతం ఉందనీ. అన్నారు.మాస్టర్ ప్లాన్ లో భాగంగా బీచ్ రోడ్డును అభివృద్ధి చేయాలని పొందు పరిచారని, అలా అయితే మత్స్యకారుల జీవనవిధానం దెబ్బతినే ప్రమాదం ఉందని . ప్రస్తుతం ఉన్న రోడ్డునే అభివృద్ధి చేయాలని, మత్స్యకారులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయాలని గంటా నూకరాజు కోరారు. మాజీ మత్స్యకారుల సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ భీమిలి సముద్ర తీర ప్రాంతంలో వి ఎం ఆర్ డి ఎ మాస్టర్ ప్లాన్ లో భాగంగా 4 నుండి 6 లైన్ల రోడ్డు వేయాలని ప్రతిపాదన వచ్చిన దృష్ట్యా, ఈ ప్రతిపాదన నిజమయితే మా మత్స్యకారుల బ్రతుకులు ప్రశ్నార్థకం అయ్యే ప్రమాదం ఉందని, మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని అన్నారు. మా పూర్తి స్థాయి జీవన విధానం సముద్రం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల నాయకులు కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న, పీరుపిల్లి ముసలయ్య, కొక్కిరి నూకరాజు, పిల్లా తాతారావు, వాడమొదలు రాంబాబు, వాడమొదలు చిన్న ఆదెప్ప, మట్టా దాసు, పైడిపల్లి నర్సింగరావు, కదిరి పోతన్న మరియు మత్స్యకారుల యువకులు పాల్గొన్నారు.



*విశాఖపట్నం మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు మిజోరం గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా విశాఖపట్నం నందు హరిబాబుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినవారిలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, డివివి. సత్యనారాయణ రాజు (77 రాజు), మహేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.*

# అరకులో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని

## మంత్రి అవంతికి ఎంపీ మాధవి వినతి



కొయ్యూరు : అరకులో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని బుధవారం విశాఖపట్నం సర్క్యూట్ హౌస్లో భేటీ అయిన రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాసరావును అరకు ఎంపీ గొడ్డేటి మాధవి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అరకు నియోజకవర్గ పరిధిలో మినీ స్టేడియం లేక క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మినీ స్టేడియం ఏర్పాటు చేయడం వల్ల గిరిజన క్రీడాకారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు, వారి శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడు తుందని అన్నారు.

ఈ విషయంపై సంబంధిత మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు.

# బిఎస్పి మాడుగుల అసెంబ్లీ అధ్యక్షులుగా సాంబమూర్తి నియామకం



దేవరాపల్లి : బహుజన సమాజ్ పార్టీ మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ నూతన అధ్యక్షులుగా చింతా సాంబమూర్తి నియామకమైనట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదిపాక దాలి రాజు తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు దాలిరాజు స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇంతవరకు మాడుగులనియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులుగా పనిచేసిన మల్లవరపు లోవరాజు పార్టీవ్యతిరేక కార్యక్రమాలుకు పాల్పడుతున్నందుకు నియోజకవర్గం అధ్యక్ష పదవీనుండి తొలిగిస్తున్నానని అయన అన్నారు. మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ నూతన అధ్యక్షులుగా విద్యావంతుడు, వి ఆర్ ఓ పదవి విరమణ పొందిన చింత సాం బమూర్తిని నియమిస్తూ అయనకు జిల్లా అధ్యక్షులు చేతులుమీదగా బహుజన సమాజ్ పార్టీ కండువా వేసి బాధ్యతలు అప్పగించారు. ఈ రోజునుండి మాడుగుల నియోజకవర్గం అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషిచేయాలనీ, పార్టీ సిద్ధాంతాలును తుచా తప్పకుండా పాటించాలని అయన పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుదె ముత్యాలు, మచ్చా రామారావు, పరవాడ అప్పారావు, మండల రమేష్, చింత అప్పారావు, ముత్యాలు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో

# నాన్ - షెడ్యూల్ ప్రాంతాలలో గల గ్రామాలను 5వ షెడ్యూల్ లో కలిపేందుకు సమావేశం



పాడేరు : 50 శాతం కంటే ఎక్కువ గిరిజన జనాభ కలిగిన నాన్ - షెడ్యూల్ ప్రాంతాలలో గల గ్రామాలను 5వ షెడ్యూల్ లో కలపడానికి సంబందించిన సమావేశం బుధవారం ఐ.టి.డి.ఏ, సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు శాసనసభ్యురాలు కోటగుల్లి బాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నాన్ - షెడ్యూలు ప్రాంతాలలో ఉన్న గిరిజనులు తమను 5 షెడ్యూలు లో కలిపి అక్కడ ఉన్న గిరిజనులకు ప్రభుత్వాలు కలిపిస్తున్న పథకాలు అన్ని తమకు కూడా వర్తించేలా చేయాలి అని అనేక మార్లు వేడుకోవడం జరిగింది అని వారి కోరిక త్వరలోనే నెరవేరడం జరుగుతుంది. ఇది చాలా ఆనందించదగ్గ విషయం అని అన్నారు. అనంతరం మాట్లాడిన అరకు శాసనసబ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నాన్ - షెడ్యూలు ప్రాంతాలలో నివాశం ఉంటున్న ఎంతో మంది గిరిజను కుటుంబాలు అభివృద్ధి విషయం కొంత వెనుకబడి ఉన్నారని ఈ ఇవిషయాన్ని మా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని వారిని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకురావడానికి నిర్ణయం ఎంత గానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సమావేశం లో పాల్గొన్న ఐ.టి.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ గిరిజనుల కొరకు భారత రాజ్యాంగ లో 5వ షెడ్యూలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక హక్కులు కల్పించడం జరిగింది అని గిరిజన ప్రాంతం అంత దీని పరిధిలోకి వస్తాది అన్ని 5వ షెడ్యూలులో ఉన్న గిరిజనులు అభివృది కొరకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు, నాన్ - షెడ్యూలు లో ఉన్న గిరిజన గ్రామాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం ఆ గ్రామంలో ఉన్న జనాభా మొత్తం లో 50శాతం పై బడి గిరిజన జనాభా కలిగిన గిరిజన గ్రామాలను 5వ షెడ్యూలులో చేర్చాడానికి సంబందించిన ప్రతిపాదనాలు ప్రభుత్వానికి త్వరలో సమర్పిస్తాము అని ఆయన తెలిపారు. పైన తెలిపిన విధముగా అర్హత కలిగిన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల పరిదిలో, గ్రామసభలను నిర్వహించి గ్రామసభ తీర్మానములు తక్షణమే తమ కార్యలయంమునకు సమర్పించాలని నాన్ - షెడ్యూలు మండల అభివృద్ధి అధికారులకు, తహశీల్దార్ లకు ఆదేశించడం జరిగింది. ఈ ప్రతిపదనాలు జులై 23న జరగనున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సమావేశంలో ప్రవేశపెట్టి తుది నిర్ణయం తీసుకుంటారు అని ఆయన అన్నారు. ఈ సమావేశం లో పాడేరు సబ్ కలెక్టరు వి.అభిషేక్, నర్సిపట్నం ఆర్.డి.ఓ. అనిత, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అదికారి వి.యస్.ప్రభాకర్ మరియు నాన్ - షెడ్యూలు మండలాల మండల అభివృద్ధి అదికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రత్నాకర్ జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోవజర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కోరిబిల్లి పరి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం గవరపాలెం పెదరామ దేవాలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగు తుందన్నారు. అలాగే స్వచ్ఛంద రక్తధాన శిభిరం కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సత్యదేవ్ హాస్పటల్ ఆద్వర్యంలో డాక్టర్ లక్ష్మి నర్సింగరావు డాక్టర్ దాడి పరమేశ్వరరావు, డాక్టర్ బొడ్డేడ ప్రియాంక, వైద్య సేవలు అందిస్తారన్నారు. దంత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం పది గంటల నుండి జరిగే మెడకల్ క్యాంపులను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మందులు ఉచితంగా అందజేయడం జరుగు తుందన్నారు.

# జాతీయ విపత్తుల పై అవగాహన



విశాఖపట్నం : జాతీయ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఎపిఎస్ డిఎంఎ), ప్రత్యేక కమిషనర్ కన్నబాబు రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీల మేయర్, కార్పోరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం నుంచి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రధాన కార్యాలయంలోని వారి ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జాతీయ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా బిల్డింగు రేగ్యులేటరి ఫ్రేం వర్కు, మనం కట్టే బిల్డింగుల విపత్తులను తట్టుకునే విధంగా ప్లాన్ ప్రకారం కట్టడం, రాబోయే విపత్తులను తగ్గించడం, బైలాస్ అభివృద్ధిని మెరుగుపరచడం, విపత్తు లను ముందుగా గుర్తించి, అర్థం చేసుకొని దానిపై పూర్తిగా అవగాహన కల్పించడం వంటివి ఈ వర్క్ షాప్ ద్వారా తెలియపరిచారు. జివిఎంసి మేయర్ అభ్యర్ధన మేరకు నగరంలో కార్పోరేటర్లు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఢిల్లీలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్న రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు దంపతులు

## మిజోరం గవర్నర్‌కు గీతం అధ్యక్షుడు శ్రీభరత్ అభినందన



సాగర్‌నగర్ : మిజోరం గవర్నర్ గా నియమితులైన కంభంపాటి హరిబాబును గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ బుధవారం ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈశాన్య రాష్ట్రం అయిన మిజోరం ప్రగతికి డాక్టర్ కంభంపాటి హరిబాబు నియామకం దోహద పడగలదని ఆకాంక్షించారు. డాక్టర్. హరిబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు గీతంతో గల ప్రత్యేక అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.





ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రదాత, గ్రేటర్ విశాఖ వృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ (రాజ్యసభ సభ్యులు ) వి.విజయసాయిరెడ్డికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో విశాఖ సర్క్యూట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం ఇచ్చి, దుశ్శాలువతో సత్కరిస్తు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 45వ వార్డ్ కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు



విశాఖ సర్క్యూట్ హౌస్ లో వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరిస్తున్న వైకాపా మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి

# గ్రేటర్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతాం

- మురికివాడలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి నివశిస్తున్న చోటే ఇంటి పట్టాలు మంజూరు
- సీఎం జగన్ సహకారంతో మురికివాడలు లేని నగరం విశాఖ
- మురికివాడలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సర్వే చేస్తుంటే ప్రతిపక్షాలు తప్పు బడుతున్నాయి
- నాయకుడు అంటే సీఎం జగనే.. మేమంతా సేవకులం

- ఎంపీ (రాజ్యసభ) వి.విజయసాయిరెడ్డి



గోపాలపట్నం : గ్రేటర్‌ఎ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని అలాగే మురికివాడలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి నివశిస్తున్న చోటే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నాయని ఈ దుష్ప్రచారాల్ని తిప్పి కోట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జివిఎంసి పరిధిలోని 89 వ వార్డులోని దుర్గా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన ముఖద్వారం మరియు రోడ్డు లను మంత్రి అవంతి శ్రీనివాస్, మేయర్ గోలాగాని హరి వెంకట కుమారిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ, జివిఎంసి ఎన్నికలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని అన్నారు. నగర పరిధిలోని 794 మురికివాడలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మురికివాడలు లేని నగరం సృష్టిస్తామని అన్నారు. మురికి వాడల్లో ఏళ్ళ తరబడి నివసిస్తున్న ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశ్యంతోనే సర్వే చేయిస్తున్నామని అన్నారు. దీనిని ప్రజలు అర్థం చేసుకొని ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలని తిప్పికొట్టాలని కోరారు. జివిఎంసి ఐదు సంవత్సరాల కాలంలో నగర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఎన్నికలకు వెళ్తామని అన్నారు. తాము ఏ అభివృద్ధి కార్యక్రమం చేసినా అది ముఖ్యమంత్రి దయతోనేనని, నాయకుడంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తామంతా కేవలం సేవకులమేనని అన్నారు. దీనిలో తాము సాధించినది ఏమీ లేదని అన్నారు. గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ, మునిసిపాలిటీ, పంచాయతీ, కార్పొరేషన్ తదితర ఎన్నికలలో గెలుపొందిదానికి కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే కారణమని అన్నారు. ఎవరైనా తమవల్లే గెలిచామని అనుకుంటే అది వారి అపోహ మాత్రమే అని అన్నారు. రోడ్డు కు తన పేరు పెట్టడం పై స్పందిస్తూ, తాను దీనికి అర్హుడను ఏవిధంగానూ కానని స్పష్టం చేసారు. పేరు మార్చాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్, జివిఎంసి మేయర్ హరి వెంకట కుమారి, పశ్చిమ నియోజక వర్గం సమన్వయ కర్త మల్లా విజయ ప్రసాద్, అనకాపల్లి శాసనసభ్యుడు గుడివాడ అమరనాథ్, 89 వ వార్డు వైకాపా నేత దొడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారి ఆశీస్సులు అందుకున్న పవర్ మెక్ సంస్థ అధినేత కిషోర్ బాబు

### విశాఖ స్టీల్‌ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ

# ప్రైవేట్ పరం కానివ్వం

**విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి.సత్యనారాయణ**



గాజువాక: ఎంతోమంది ప్రాణ త్యాగం తో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వబోమని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారంలో కేంద్ర ప్రభుత్వం 100% పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయానికి నిరసనగా ఫిబ్రవరి 12 నుండి కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 153 వ రోజుకు చేరు కుంది. ఈ దీక్షా శిబిరాన్ని బుధవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఉప్పు కార్మికులకు అండగా నిలుస్తామన్నారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగ సంస్థగా కేంద్రం కొనసాగించేలా గా వైకాపా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని కార్మికులు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం కాకుండా అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు కర్మాగారం కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్, మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేయాలి



విశాఖపట్నం : క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) పథకంలో భాగంగా సిడిఎంఎ కమిషనర్ ఎం. మల్లిఖార్జున నాయక్ రాష్ట్రంలోని అందరు మున్సిపల్ కమిషనర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త తరలింపు స్టేషన్ల నిర్మాణపు టెండర్ల ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ఆరా తీసి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మోడల్ పైలెట్ వార్డులలో యూజర్ చార్జీల వసూలు మందకొడిగా సాగుతున్నాయని, వసూల్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. వీధి కుక్కలకు ఏ.బి.సి, ఏ.ఆర్.వి. వ్యాక్సినేషన్ వేయాలని ఆదేశించారు. ప్లాంటేషన్ కార్యక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ను పూర్తిచేయాలని, వైయస్సార్ అర్బన్ క్లినిక్ లు త్వరతగతిన భూమి పూజచేసి వాటిని నిర్మించాలని, వార్డు సచివాలయ కార్యదర్శిల సర్వీస్ రిజిస్టర్లను అక్టోబర్ నాటికి తెరిచి, కార్యదర్శుల అందరకు ఆయా విభాగాలపై శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. వార్డు సచివాలయల బిల్డింగ్ నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో ఉన్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిఅధికారులను ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com